# బీఆర్ఎస్‌తోనే కలలు సాకారం

- ఇంటింటి ప్రచారంలో గువ్వల అమల



అమ్రాబాద్ వెంకటేశ్వర్లబావిలో మహిళలతో మాట్లాడుతున్న గువ్వల అమల


అమ్రాబాద్, నవంబర్ 25: తెలంగాణ రాష్ట్రంలో సామాన్యుల కలను సాకారం చేసేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని జీబిఆర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమల అన్నారు. శుక్రవారం రాత్రి అమ్రాబాద్ మండలంలోని వెంకటేశ్వర్లబావిలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె పాల్గొన్నారు. అనంతరం గ్రామ మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజును గెలిపించాలని తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మహిళల అభ్యున్నతి, ఆర్థికంగా మహిళలు ఎదగడానికి చేయూత లభిస్తుందని ఆడబిడ్డకు సురక్షిత ప్రసవాలు మన ప్రభుత్వ దవాఖానలో జరిగేలా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందేనని తెలిపారు. అదేవిధంగా ప్రతి సామాన్యుడి కలను సాకారం చేసేవిధంగా బీఆర్ఎస్ ప్రభు త్వం కృషిచేస్తుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటువేసి గువ్వల బాలరాజు గెలుపులో అండగా ఉందామని ఆమె కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం**

అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, యువకులు 27 రోజులుగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం అమ్రాబాద్, పదర మండలాల్లోని ఏమిరెడ్డిపల్లి, తెలుగుపల్లి, అమ్రాబాద్, మన్ననూర్, పదర, వంకేశ్వరంలో బీఆర్ఎస్ నా యకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేయాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అందే సంక్షేమ ఫలాలను వివరించారు. కారు గుర్తుకు ఓటువేసి మూడోసారి గువ్వలను గెలుపించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమ్రాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు




## అభివృద్ధిని చూసి ఓటేయాలి



మర్రిపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పునుంతల, నవంబర్ 25: గత 9 సంవత్సరాలలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం ఉప్పునుంతల బీసీ కాలనీ,ఎస్సీ కాలనీ,మర్రిపల్లిలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు సింగిల్‌విండో చైర్మన్ భూపాల్‌రావు, మురళి, ప్రభాకర్, శ్రీను, రాంప్రసాద్, వెంకటేశ్, కుర్మయ్య, పరమేశ్, లింగస్వామి, పోశాలు, శ్రీను, ఎల్లయ్యయాదవ్, చిన్నజంగయ్య, మల్లేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

## ఇద్దరిపై కేసు నమోదు

అమ్రాబాద్, నవంబర్ 25: అచ్చంపేట ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి మద్యం స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఘటన పదర మండలంలోని ఇప్పలపల్లి, గానుగపెంట గ్రామాల్లో శనివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఎక్సైజ్ సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పలపల్లి, గానుగపెంటలలో ఎన్నికల నేపథ్యంలో దాడులు నిర్వహించగా 27లీటర్ల మద్యం, 26లీటర్ల బీర్లు, 30కేజీల నల్లబెల్లం, 20కేజీల ఫటిక, 5లీటర్ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రెండు ఇళ్లలో మద్యం స్వాధీనం చేసుకున్నామని ఇంటిలో ఎవరూ లేరని పూర్తి విచారణ జరిపి పేర్లు వెల్లడిస్తామని పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం క్రయవిక్రయాలు నేరమని మద్యం, సారా అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ పందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు సతీశ్‌కుమార్, బాలరాజు, సిబ్బంది ఆంజనేయులు, బాలయ్య, ఉష, అసిఫ్ పాల్గొన్నారు.

## విప్ గువ్వల సమక్షంలో చేరికలు



ప్రభుత్వ విప్ గువ్వల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

వంగూరు, నవంబర్ 25: బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్ముతున్న కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండలంలోని అన్నారం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన చంద్రశేఖర్ రెడ్డి,హరిప్రసాద్, చెన్నయ్య, పర్వతాలుతో పాటు 10 మంది కరుడు గట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో విప్ గువ్వల సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భం గా విప్ గువ్వల మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజలకు ఎనుకటి కష్టాలు తప్పవన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. అచ్చంపేటలో 50 వేల మెజార్టీతో గులాబీజెండా ఎగరడం ఖాయమన్నారు.

***సొంత గూటికి...***

మండలంలోని గాజరలో బలవంతంగా ముగ్గురు బీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ నేతలు పార్టీలో చేర్చుకోగా, వారు తిరిగి శనివారం మండల బీఆర్ఎస్ నాయకులు శ్రీపతిరావు ఆధ్వర్యంలో గణేశ్, వెంకటేశ్ తదితరులు సొంత గూటికి చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు లక్ష్మణ్, సైదులు, పలువురు పాల్గొన్నారు.



ఉమ్మాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## గువ్వల గెలుపే లక్ష్యంగా ప్రచారం

బల్మూరు, నవంబర్25: అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని రామాజీపల్లి, మహదేవపూర్, బాణాల, గోదల్, బల్మూరు తదితర గ్రామల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి 9సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పథకాలను, సంక్షేమ ఫలాలు వివరించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే అభివృద్ధి శూన్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ,జెడ్పీటీసీ లక్ష్మీ, విండోచైర్మెన్ నర్సయ్య, సీనియర్ నాయకులు కరుణాకర్‌రావు, చుక్కారెడ్డి, బండపల్లి వెంకటయ్య, నాగయ్య ఎంపీటీసీలు ఆంజనేయులు, నారయణ, సురేందర్‌రావు, లక్ష్మీదేవమ్మ, సర్పంచులు శివశంకర్, రవిచంద్రారెడ్డి, పద్మ, కృష్ణయ్య,రేవతి, ప్రియాంకగణేష్, సువర్ణ, ఉపసర్పంచులు తిరుపతయ్య, రాజు, నిరంజన్, నాయకులు తిరుపతయ్య, నాగేశ్వర్‌రావు, రాములు, రమేష్‌నాయక్, ధారసింగ్, మల్లయ్య, వెంకటయ్య, చంద్రమోహన్, బాలస్వామి, గోవర్ధన్, చంద్రయ్య, నాగయ్య ఉన్నారు.



చెన్నారం గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు